RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 338 గురువారం 10 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

### కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి

# హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయిన రేవంత్
- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపిన సీఎం
- కపిల్ దేవ్, అజయ్ దేవగన్‌లతో భేటీ
- రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి
- కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.
- ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు
- ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ఆయన దేశ రాజధానికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన పూర్తిగా పాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించడం గమనార్హం.పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌తో సమావేశమై రాష్ట్రానికి యూరియా సరఫరా, జహీరాబాద్ స్మార్ట్ సిటీకి నిధులు, వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లకు ఆర్థిక చేయూత వంటి అంశాలపై చర్చించారు.ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్

- యూరియా అధిక వాడకంపై ఆందోళన
- తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాకు జేపీ నడ్డా హామీ
- ఎరువుల సరఫరాకు మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు
- యూరియా వాడకం 21 శాతం పెరగడంపై కేంద్రం ఆందోళన
- ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని అధికారులకు సూచన
- సేంద్రియ సాగుకు 'ప్రణామ్' పథకం ద్వారా ప్రోత్సాహం



తెలంగాణకు అవసరమైన యూరియా కోటాను పెంచాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర రైతాంగానికి ఎరువుల కొరత రాకుండా చూస్తామని హామీ ఇచ్చింది. అయితే, అదే సమయంలో రాష్ట్రంలో యూరియా వాడకం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది.ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్రానికి యూరియా కోటాను పెంచాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియాను వెంటనే సరఫరా - మిగతా 2 లో

## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

- డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు
- మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందనిద
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు
- మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు
- గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు




# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్

- భక్తులకు రుచికరమైన అన్నప్రసాదం అందించాలనే లక్ష్యంతో టీటీడీ కీలక నిర్ణయం
- రాత్రి అన్న ప్రసాదంలోనూ ప్రత్యేక వడ్డింపు!
- శ్రీవారి దర్శనం విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్న దేవస్థానం
- అన్నప్రసాదం విషయంలోనూ పలు జాగ్రత్తలు
- శ్రీవారి భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేలా చర్యలు
- తాజాగా తిరుమల శ్రీవారి భక్తులకు ఇకపై రాత్రి వేళ కూడా అన్నప్రసాదంలో వడలు వడ్డించాలని నిర్ణయం



శ్రీవారి భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేలా టీటీడీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది.తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. శ్రీవారి దర్శనం విషయంలో ఇబ్బందులు - మిగతా 2 లో

### జగన్ కాన్వాయ్ నుంచి

## జారిపడ్డ వైసీపీ నేత




- బంగారుపాళ్యంలో ఉద్రిక్తంగా మారిన జగన్ పర్యటన
- అనుమతి లేకున్నా భారీ వాహనాలతో వైసీపీ శ్రేణుల రోడ్ షో
- నియంత్రణకు పోలీసుల స్వల్ప లాఠీఛార్జ్
- హెలిప్యాడ్ వద్ద తోపులాట, కాన్వాయ్ నుంచి జారిపడ్డ నేత
- ఇది దండయాత్రలా ఉందంటూ టీడీపీ నేతల విమర్శలు

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?




- గుజరాత్‌లో కుప్పకూలిన గంభీర వంతెన ప్రమాదంలో పది మందికి పైగా మృతి
- ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదన్న కవిత
- ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శ
- డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు

## డిసెంబర్ నాటికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు




- నిర్మాణంలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను పరిశీలించిన సభాపతి
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఈ డిసెంబర్ నాటికి అందుబాటులో
- ఉంటాయన్న సభాపతి
- చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మాణం
- 35 మంది మంత్రులు, 36 న్యాయమూర్తుల క్వార్టర్స్ మార్చి నాటికి అందుబాటులోకి
- శరవేగంగా శాశ్వత సచివాలయం, హైకోర్టు నిర్మాణ పనులు

# భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'

- సరిహద్దులో అతిపెద్ద డ్యాం నిర్మాణం
- 'చైనా మిలటరీ కంటే ఆనకట్టే ప్రమాదం'
- చైనా వాటర్ బాంబ్‌గా ఉపయోగించే అవకాశం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ వ్యాఖ్య
- భారత్‌తో సరిహద్దులో ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది
- చైనా మిలటరీ కంటే ఈ డ్యాంతోనే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు
- చైనా వ్యూహాలకు దీటుగా భారత్ కూడా పలు చర్యలు



భారత్‌తో సరిహద్దులో ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. దీన్ని చైనా వాటర్ బాంబ్‌గా ఉపయోగించే అవకాశం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ పీటీఐ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. చైనా మిలటరీ కంటే ఈ డ్యాంతోనే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా వ్యూహాలకు దీటుగా భారత్ కూడా పలు చర్యలు తీసుకుంటోంది.భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌కు సమీపంలో ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తోంది. దీనికి యార్లుంగ్ త్సాంగ్పో ఆనకట్టగా పేరుపెట్టింది. టిబెట్‌లో యార్లంగ్ సాంగ్పో నదిగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ఈ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి 2024లో చైనా సర్కారు ఆమోదం తెలిపింది. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ఐదేళ్లలో దీన్ని నిర్మించాలని డ్రాగన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 60 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు.

**'చైనా మిలటరీ కంటే ఆనకట్టే ప్రమాదం'**

బ్రహ్మపుత్రనది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టును - మిగతా 2 లో

# మంత్రులకు చంద్రబాబు వార్నింగ్



- మంత్రులు సంతృప్తికరంగా పనిచేయడం లేదు
- మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- విపక్షాల తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశం
- పనితీరు బాగోకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తానని స్పష్టీకరణ
- ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు
- వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

మంత్రులెవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను కించపరిస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని సీఎం చెప్పారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందన్నారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారని చంద్రబాబు ఆక్షేపించారు. జగన్ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలన్నారు. - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

### కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?



గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్ మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) లేదా ఇతర ఏజెన్సీలతో ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. "మొన్న మోర్బీ వంతెన కూలి వందల మంది చనిపోయిన ఘటన మరువక ముందే, ఇప్పుడు గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగితే రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏం సమాధానం చెప్తుంది?" అని కవిత ప్రశ్నించారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పలు వాహనాలు నదిలో పడిపోగా, సుమారు పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

### డిసెంబర్ నాటికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు



రాజధాని అమరావతిలో పనులు ఊపందుకున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శాశ్వత సచివాలయం, హైకోర్టు నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. గత నెలలో అమరావతికి వచ్చిన నిపుణుల బృందం ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు పునాదులను పరిశీలించింది. వారి సూచనల మేరకు ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లను సభాపతి అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఈ డిసెంబర్ నాటికి అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అక్కడ జోరుగా పనులు సాగుతున్న పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మార్చి నాటికి అందుబాటులోకి : 35 మంది మంత్రులు, 36 న్యాయమూర్తుల క్వార్టర్స్ మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ నివాస సముదాయాలు మంత్రుల క్వార్టర్స్‌తో పాటే ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్, ఆసుపత్రి, క్లబ్ హౌస్ వంటివి కూడా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ యూజెస్ వంటి అన్ని వసతులు ఉండేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసం, రాజ్ భవసన్‌లు కృష్ణా నది వెంబడి ఉంటాయన్నారు.

### కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి



ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌తో భేటీ కాగా, తెలంగాణలో క్రీడాభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి చూపారు. అయితే, ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో ఎవరితోనూ భేటీ కాకుండానే తిరిగి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. c

### రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్



చేయాలని అధికారులను ఆదేశించారు. సరఫరా అయిన యూరియాను వ్యవసాయేతర పనులకు మళ్లించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని జిల్లాలకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తెలంగాణలో యూరియా వాడకం పెరగడంపై మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో యూరియా అమ్మకాలు ఏకంగా 21 శాతం పెరిగాయని ఆయన గుర్తు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. 'ప్రణామ్' పథకం కింద రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన వివరించారు.

# భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'

మొదటిపేజీ తరువాయి



నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జల ప్రవాహాన్ని నియంత్రించగలదు. భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలదు. అందుకే దీన్ని వాటర్ బాంబ్‌గా అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ అభివర్ణించారు. చైనా మిలటరీ కంటే ఈ ఆనకట్టే భారత్‌కు అత్యంత ప్రమాదకరమని పెమా ఖండూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేసి ఉంటే ఈ డ్యాం వల్ల భారత్‌కు పెద్దగా సమస్య వచ్చేదికాదని పెమా ఖండూ తెలిపారు. ఎందుకంటే ఆ ఒప్పందం ప్రకారం బ్రహ్మపుత్ర జలాలను కొంతమేర తప్పనిసరిగా కిందకు వదలాల్సి వస్తుందన్నారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయనందున వేసవికాలంలో బ్రహ్మపుత్ర జలాలను భారత్‌లోకి రాకుండా చైనా మళ్లించే అవకాశం ఉందన్నారు. తద్వారా అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్దమొత్తంలో నీటిని విడుదల చేస్తే దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. "చైనా ఎప్పుడు ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. ఆనకట్ట నిర్మించి వారు అకస్మాత్తుగా నీటిని విడుదల చేస్తే, మన మొత్తం సియాంగ్ బెల్ట్ నాశనం అవుతుంది. ముఖ్యంగా ఆది తెగ సహా ఆ తరహా సమూహాలు అక్కడ ఎక్కువగా నివాసం ఉంటారు. ఆది తెగ ఆస్తి, భూమి, ముఖ్యంగా మానవ జీవితం వినాశకరమైన ప్రభావాలను ఎదుర్కొంటాయి. అసోంలో కూడా బ్రహ్మపుత్ర నది వరద వల్ల భారీ నష్టం సంభవిస్తుంది."చైనా నిర్మిస్తున్న డ్యాం పూర్తైతే సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం ఉందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ కూడా డ్యాం నిర్మాణం చేపడితే చైనా ఒక్కసారిగా నీటి ప్రవాహాన్ని కిందకి వదిలినా అదుపు చేసే వీలు ఉంటుందన్నారు. చైనా నిర్మిస్తున్న డ్యాంపై అరుణాచల్‌ప్రదేశ్‌లో ఉన్న ఆది తెగ వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అరుణాచల్‌లో కూడా ఓ ప్రాజెక్టును నిర్మించనున్నాం. దాని వల్ల మా నీటి అవసరాలను దాని ద్వారా తీర్చుకునే అవకాశం ఉంటుంది. చైనా ఒక్కసారిగా నీటిని విడుదల చేసినా భారత్ నిర్మించే డ్యాం వల్ల ఆ వరదను నియంత్రించే అవకాశం దక్కుతుంది. చైనా నిర్మిస్తున్న ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. రక్షణ పరంగానూ భారత్‌కు దీనివల్ల సమస్యలు పొంచి ఉన్నాయి. యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిని చైనా వాటర్ బాంబ్‌గా ప్రయోగించే ప్రమాదం ఉంది.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్



మొదటిపేజీ తరువాయి

లేకుండా చర్యలు తీసుకుంటున్న దేవస్థానం, అన్నప్రసాదం విషయంలోనూ పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. శ్రీవారి భక్తులకు రుచికరమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేలా చర్యలు చేపడుతోంది. తాజాగా తిరుమల శ్రీవారి భక్తులకు ఇకపై రాత్రి వేళ కూడా అన్నప్రసాదంలో వడలు వడ్డించాలని నిర్ణయించింది. గత ఆదివారం నుంచి తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకూ అన్నప్రసాదంలో వడలు వడ్డించే కార్యక్రమం ప్రారంభమైంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదివారం సాయంత్రం అన్నప్రసాదంలో వడలు వడ్డింపు కార్యక్రమం ప్రారంభించారు. అన్నప్రసాద భవనంలో స్వామివారి చిత్రపటం వద్ద వడలను ఉంచి పూజ నిర్వహించారు. ఆనంతరం భక్తులకు వడలు వడ్డించారు. డైలీ అంతమందికి: భక్తుల కోసం టీటీడీ ప్రస్తుతం రోజూ 70 వేల నుంచి 75 వడలను ప్రత్యేకంగా తయారు చేయిస్తోంది. శనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర వంటి పదార్థాలతో భక్తుల రుచికి అనుగుణంగా వడలు తయారు చేయిస్తోంది. తొలుత పైలెట్ ప్రాజెక్టుగా వడల వడ్డింపు కార్యక్రమం ప్రారంభించిన టీటీడీ భక్తుల నుంచి మంచి స్పందన రావటంతో మధ్యాహ్న భోజనం సమయంలో వీటిని వడ్డిస్తోంది. ఇప్పుడు రాత్రి కూడా వడలు వడ్డించాలని నిర్ణయించిన టీటీడీ జులై 6వ తేదీ నుంచి ఆ నిర్ణయం అమలు చేస్తోంది. ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నప్రసాదంలో భక్తులకు వడలు అందించనున్నారు.

# జగన్ కాన్వాయ్ నుంచి జారిపడ్డ వైసీపీ నేత

మొదటిపేజీ తరువాయి

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటన తీవ్ర ఉద్రిక్తతకు, గందరగోళానికి దారితీసింది. వైసీపీ శ్రేణులు నిబంధనలను బేఖాతరు చేస్తూ భారీగా తరలిరావడంతో పలుచోట్ల తోపులాట జరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే, జగన్ పర్యటన సందర్భంగా రోడ్ షోకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. షరతులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిత్తూరు ఎస్పీ మణికంఠ ముందే హెచ్చరించినా వారు లెక్కచేయలేదు. బెంగళూరు నుంచి అరగొండ ఫ్లైఓవర్ వద్ద



ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు జగన్ చేరుకోగానే గందరగోళం మొదలైంది. అక్కడ కేవలం 30 మందికే అనుమతి ఉండగా, వందలాది మంది ఒక్కసారిగా దూసుకురావడంతో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వైసీపీ నేత విజయానంద రెడ్డి కాన్వాయ్ వాహనం పైనుంచి జారిపడ్డారు. అనంతరం బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో జగన్‌తో సమావేశమయ్యేందుకు 500 మందికి పోలీసులు అనుమతించారు. కానీ, జగన్ రాకముందే వేలాదిగా కార్యకర్తలు యార్డులోకి చొచ్చుకెళ్లడంతో అక్కడ కూడా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఇది రైతులను పరామర్శించే యాత్రలా కాకుండా, ఓ దండయాత్రలా ఉందని వారు విమర్శించారు. గతంలో సత్యసాయి, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో జరిగిన జగన్ పర్యటనల్లోనూ ఇలాంటి ఘటనలే పునరావృతం కావడం గమనార్హం.

# మంత్రులకు చంద్రబాబు వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవులు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయం పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవులు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టడంలో విఫలమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రులు అన్ని విషయాలపై సకాలంలో స్పందించాలని గట్టిగా సూచించారు. "విపక్షాల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడే తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మీరు సరిగా స్పందించకపోతే మీ స్థానంలో కొత్తవాళ్లు వస్తారు. ఇక మంత్రులు రోజులు లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. వైసీపీ నాయకులు మహిళల పట్ల కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని, వారి నిజ స్వరూపాన్ని ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఏ చిన్న విషయాన్ని కూడా ఉపేక్షించవద్దని, ప్రజాక్షేత్రంలో వాస్తవాలను బలంగా వినిపించాలని ఆయన ఆదేశించారు.

**200 కంపెనీలకు మెయిళ్లు.. వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా వివిధ సంస్థలకు మెయిళ్లు పెట్టడాన్ని



సీఎం తీవ్రంగా పరిగణించారు. పెట్టుబడులను అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలను మంత్రివర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు పెట్టారని తెలిపారు. వైకాపా కుట్రలపై విచారణకు ఆదేశిస్తామని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే



మొదటిపేజీ తరువాయి

మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 10 - 07 - 2025

## మినిస్టర్ సీతక్క జన్మదిన వేడుకలు



**ములుగు తెలంగాణ సేన:** ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బాలసాధనం హాస్టల్లోని అనాధ పిల్లలకు బీసీ సెల్ ములుగు మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో సీతక్క అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ చేసి అనంతరం అనాధ పిల్లల సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరుపుకున్న తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదారపు రాజు కోగిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


## నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లోమంత్రి సీతక్క జన్మదిన వేడుకలు....

### జనగాం లక్ష్మణ్, వాసం కుమారస్వామి




**నర్సంపేట తెలంగాణ సేన :** స్థానిక నర్సంపేట పట్టణం యందు ఈరోజు 9 జులై 2025 బుధవారం రోజున అంబేద్కర్ సెంటర్ కూడలియందు జనగాం లక్ష్మణ్ వాసం కుమారస్వామి ఆధ్వర్యంలో మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించగా మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యంపు అడవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ మన అందరి అక్క సీతక్క. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సీతక్క ఆరోగ్యంగా సుఖ సంతోషంగా ఉండాలని ప్రజాసేవకు అంకితమై కలకాలాలు సేవ చేయాలని మేము ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ కేకు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు జనగాం లక్ష్మణ్, వాసం కుమారస్వామి ఈసం మధుసూదన్ మెరుగు శ్రీనివాస్ జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ చుంచా లక్ష్మీనారాయణ పోస్ట్ ఆఫీస్ సమ్మయ్య సార్ ఇర్ప పుల్లమ్మ పోడెం రాణి మల్లెల రజిత చాట్ల నాగమణి కుదుమ రాణి చుంచ హైమా కంటెం సుహాసిని ధనసరి భారతి కల్తీ నాగమణి ధనసరి కళ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం



విశాఖపట్నం, జయజయహే : జులై 13 2025 ఆదివారం రోజు శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం రోజున ఉదయం 6:00 గంటలకు తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం కలదు. ముఖ్య గమనిక 13న ముఖ్యంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాం. కావున మహిళా భక్తులందరూ 10 నుంచి 12 , 20 మంది వరకు ఒకే రకం చీరలను ధరించి అధిక సంఖ్యలో రాగలరు. ఇలా 10 నుంచి 20 మంది మహిళలు వేరువేరు గ్రూపులుగా చీరల రంగులను ఎంచుకోగలరు. మహిళలందరిచే కోలాటాలతో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుంది. అలాగే చిన్నపిల్లలకు శ్రీకృష్ణుడి వేషం , శ్రీరాముడివేశం , వెంకటేశ్వర స్వామి వేషం సత్యభామల వేషం మరె ఇతర వేషధారణలతో పిల్లలను తీసుకు రాగలరు. ఆ రోజు వేకువజామున స్వర్ణగిరి దివ్య క్షేత్రం కు రాగలరు. 13న గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులందరూ హిందూ సాంప్రదాయ దుస్తులతో స్వామివారి పాదాల వద్దకు రాగలరు.

## జింకను కాపాడిన నారిశక్తి టీం



**ముధోల్: 09జూలై :తెలంగాణ సేన న్యూస్.** : ముధోల్ మండలంలోని బ్రహ్మాన్ గావ్ గ్రామ శివారులో బుధవారం జింక పై కుక్కలు దాడి చేశాయి. దీంతో స్థానికులు డయల్ 100 పోన్ చేయటంతో ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో పోలిస్ నారీ శక్తి టీం తేజశ్రీ,విజేత,లు సంఘటన వేళ్ళి జింక ను కాపాడారు. ఆనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గాయపడిన జింకను అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. స్థానిక పోలిస్ స్టేషన్ లో అటవీశాఖ బీట్ ఆఫీసర్ శంకర్ కు పోలిసులకు జింకను అందించారు. గాయపడిన జింక కు పశు వైద్యాధికారి రవిందర్ చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ యశ్వంత్ రావ్, హేడ్ కానిస్టేబుల్ లు సుభాష్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## శిశు మందిర్ పాఠశాలలో గోరింటాకు పండుగ



**ముధోల్:09జూలై(తెలంగాణ సేన న్యూస్.):** ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అకా డమిక్ ఇంచార్జ్ స్వప్న అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశా లలో గోరింటాకు పండుగను వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిక స్వయంగా గోరింటాకును తయారుచేసి తోటి విద్యార్థులకు అరచేతులో గోరింటాకును పెట్టుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడిని తగ్గిస్తుందని రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలియజేశారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను ప్రభుత్వం ఆదు ఆదుకోవాలి

### సిఐటియు రాష్ట్ర నాయకులు కొయ్యడ రామన్న



మహబుబాబాద్ చిన్న గూడూరు జులై 9 (తెలంగాణ సేన) : ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కొయ్యడ రామన్న అన్నారు. బుధవారం చిన్నగూడూరు మండల కేంద్రంఅఖి యూనియన్ దాశరధి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో అఖిలపక్ష ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటి యూనియన్ రాష్ట్ర నాయకులు కొయ్యాడా రామన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు తెలిపారు.అన్ని యూనియన్లు కలిసి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని కోరారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల మల్లయ్య కందుకూరి సుధాకర్ జక్కుల లింగయ్య అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

# కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజు నర్సంపేట పట్టణంలో లిఅల్ ట్రేడ్ యూనియన్ %జ×ుఖ, దీ=ఖ, ౘ×ుఖజ, ౘ×ఖీఖ% న్యూ, %×ఖీఖ,ుఖజ×% సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి జయలక్ష్మి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా %ౘ×ఖీఖ% న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, %దీ=ఖ% జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు,%ౘ×ుఖజ% జిల్లా డిప్యూటీ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని రోజుకు ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటలు పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి కి గురి చేయడమని ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలిపి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ,%జ×ుఖ% పట్టణ కార్యదర్శి రాజు, మున్సిపల్ యూనియన్ యశోద, ఆశా యూనియన్ సుజాత, ఏ ఎఫ్ టు యు నాయకులు జనార్ధన్ రమేష్, ఏఐటీయూసీ నాయకులు గోవర్ధన చారి, ఎడ్ల నాగులు, కొత్తగట్టు నరసింహం, కిషోర్, కనకమల్లు, సిపిఐ కార్యవర్గ సభ్యుడు అక్క పెల్లి రమేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు సుమన్ మొగిలి బాలు కృష్ణ మల్లయ్య స్వరూప %ఈౘ% జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి,%ుఖజ×% జిల్లా కార్యదర్శి అడ్డురి రాజు,జిల్లా నాయకులు %ౘ% కట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజు నర్సంపేట పట్టణంలో లిఅల్ ట్రేడ్ యూనియన్ CITU, BRTU, AITUC, AIFTU% న్యూ, FTU,TUCI సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి జయలక్ష్మి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా %ౘ×ఖీఖ% న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, %దీ=ఖ% జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు,%ౘ×ుఖజ% జిల్లా డిప్యూటీ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని రోజుకు ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటలు పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి కి గురి చేయడమని ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలిపి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ,%జ×ుఖ% పట్టణ కార్యదర్శి రాజు, మున్సిపల్ యూనియన్ యశోద, ఆశా యూనియన్ సుజాత, ఏ ఎఫ్ టు యు నాయకులు జనార్ధన్ రమేష్, ఏఐటీయూసీ నాయకులు గోవర్ధన చారి, ఎడ్ల నాగులు, కొత్తగట్టు నరసింహం, కిషోర్, కనకమల్లు, సిపిఐ కార్యవర్గ సభ్యుడు అక్క పెల్లి రమేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు సుమన్ మొగిలి బాలు కృష్ణ మల్లయ్య స్వరూప %ఈౘ% జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి,%ుఖజ×% జిల్లా కార్యదర్శి అడ్డురి రాజు,జిల్లా నాయకులు %ౘ% కట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### బిఎస్ఐ రాష్ట్ర ఇన్చార్జి సంజయ్ బోధి కస్తూరె



**ముధోల్:జూలై 09:తెలంగాణ సేన న్యూస్.** : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడానికి సమతా సైనిక్ దళ్ దోహదపడుతుందని భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి సంజయ్ బోధి కస్తూరె అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని నాగార్జున నగర్ బుద్ధ విహార్ ఆవరణలో రెండు రోజులపాటు నిర్వహించిన సమతా సైనిక్ దళ్ ప్రశిక్షణా శిబిరం ముగిసింది. ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమతా సైనిక్ దళ్ ముఖ్య ఉద్దేశం యువతలో క్రమశిక్షణ పెంపొందించడంతోపాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా చూడడమే అన్నారు.

అదేవిధంగా భారత రాజ్యాంగ సంరక్షణకు యువత ముందు వరుసలో ఉండాలని సూచించారు. గౌతమ బుద్ధుని బోధనలతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడమే ధ్యేయమన్నారు. అదేవిధంగా తమ సొంత కుటుంబాన్ని సైతం మహానీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లడంలో యువతకు సమతా సైనికులు మార్గదర్శనం చేస్తుందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన సమతా సైనిక్ దళ్ సభ్యులు ముందుంటారని పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన శిబిరం విజయవంతంగా ముగియడంతో సమతా సైనిక్ దళ్ ఉత్తర తెలంగాణ ఉపాధ్యక్షులు నారాయణ వాగ్మారేను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎస్డి జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ బన్సోడే, బిఎస్ఐ జిల్లా కోశాధికారి రామ్ చందర్ జంగ్మే, ఉపాసకులు, ఉపాసికులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

### ఫార్మసీ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

### వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్





**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ** సేన న్యూస్, జూలై 9. :విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ఉద్బోధించారు. మంగళవారం పట్టణ శివారు అనంతరం లో వాత్సల్య ఫార్మసీ కళాశాలలో కాన్వకేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా వాత్సల్య ఫార్మసీ కళాశాల ఫౌండర్ దరిపల్లి అనంత రాములు చిత్ర పటాని చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ,వాత్సల్య లో విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఫార్మసీ రంగంలో నిర్వహిస్తున్న వివిధ ఫార్మా ఫెస్ట్ లలో పేపర్ ప్రజెంటేషన్ లు ,సెమినార్ ల లో పాల్గొనాలని సూచించారు. బీ ఫార్మసీ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి ఒక ఎంటర్ ప్రైనర్ గా ఎదగాలని, తద్వారా ఉపాధి పొందుతూ పలువురికి అవకాశాలు కల్పించాలని కోరారు.ఫార్మా కంపెనీలు స్థాపించాలని, అంతే కాకుండా నూతన ఫార్మాడ్రగ్స్ ను కని పెట్టాలని అభిలాషించారు. ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ మహమ్మారి నుంచి మానవాళిని కాపాడడానికి మొట్ట మొదటగా వ్యాక్సిన్ కనిపెట్టింది భారత్ బయోటెక్ మన దేశ ఫార్మ సిస్టులే అని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఫార్మా హబ్ గా పేరొందింది అని తెలిపారు. బీ ఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ,విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కు మా కళాశాల ఎప్పటికీ ముందు ఉంటుందని వెల్లడించారు. ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రతి సంవత్సరం క్యాంపస్ ప్లేస్ మెంట్, జాబ్ మేళాల ను నిర్వహించి విద్యార్థులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అన్నారు. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగాజిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు. కళాశాలలో బీ ఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కాన్వకేషన్ డే ని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అతిథులు , తల్లిదండ్రుల మధ్య జరుపుకొని నాలుగు సంవత్సరాలు బీ ఫార్మసీ కోర్సులో వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ పట్టాలను ముఖ్య అతిథి డాక్టర్ లక్ష్మణరావు , కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీధర్ బాబులు విద్యార్థులకు పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీరామ పాదుక పట్టాభిషేకం.....





**భారిగా తరలివచ్చిన మహిళలు**

**బోయినిపల్లి,జూలై 09 (తెలంగాణ సేన ప్రతినిధి** – అనీఫ్) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో గత 70 రోజులుగా రామాయణ ప్రవచనాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా చివరి రోజు శ్రీరామ పాదుక పట్టాభిషేక మహోత్సవం అట్టహాసంగా నిర్వహించగా, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ భక్తిని చాటారు. శ్రీరామ పాదుకల ఊరేగింపులో ఊరు– ఊరంతా మహిళలు తరలివచ్చి, మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ, స్థానిక హనుమాన్ దేవాలయంకు చేరుకొని ఆలయ ఆవరణలో పట్టాభిషేక క్రతువు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సజీవంగా మనిషి సమాజంలో లేకున్నా తన నమ్మిన సిద్ధాంతం ఉంటుంది

**కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి స్మరణ సభలో**

**సాక్షి దినపత్రిక మహబూబాద్ జిల్లా స్టాపర్ ఈరగాని బిక్షం**




**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం తెలంగాణ సేన జూలై 9:** మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ నిర్మాణం మొదలుకొని మరిపెడ మండల నాయకుడుగా ఎదిగి తన జీవితకాలం సిపిఎం పార్టీ సిద్ధాంతాల కోసం త్యాగం చేసిన వ్యక్తి కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి తను నడిచిన దారిలో తన కోడుకు లింగంపల్లి దయానంద్ కూడా తన నమ్మిన సిద్ధాంతం వైపు నడుస్తూ మూఢనమ్మకాల నిర్మూలనపై మనిషి ఏదైనా ఈ భూమి మీద సృష్టించింది అని సైన్స్ దారుణ మాత్రమే సాధ్యమని ఎద్దైనా మూఢనమ్మకాలను నమ్మి ఎవరు బలి కావద్దని జన విజ్ఞాన వేదిక ద్వారా లింగంపల్లి దయానంద్ సమాజంలో మార్పు కోసం పనిచేస్తున్నాడని తండ్రి అడుగుజాడల్లో సిద్ధాంతంలో నడుస్తున్నాడని మాట్లాడి,ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించిన సాక్షి దినపత్రిక మహబుబాబాద్ జిల్లా స్టాపర్ ఈరగాని,భిక్షం, సీనియర్ రిపోర్టర్ జంపాల, చక్రధర్, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు చిత్తారి సోమన్న.రవి తదితరులు పాల్గొన్నారు

## యోగ సింధూర్ విజయోత్సవ సభ



తెలంగాణసేన : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష మందికి పైగా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన “యోగసింధూర్ – ఆరోగ్య భారత్ ఉద్యమం” విజయవంతంగా ముగియడంతో ఘనంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సేకరించిన విరాళాలను దేశ రక్షణలో ప్రాణాలర్పించిన వీర జవాన్లు మురళీ నాయక్, బి. సంతోష్ కుమార్ కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రెండు లక్షల రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. మిగిలిన 1,30,070 మొత్తాన్ని నేషనల్ డిఫెన్స్ అకాడమీ విరాళంగా అందజేశారు. వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు ఈ ఉద్యమం లక్ష మందికి పైగా ప్రజల యోగ సాధనతో ఆరోగ్య చైతన్యాన్ని ప్రేరేపించడమే కాకుండా, దేశభక్తిని పెంపొందించడంలోనూ గొప్ప విజయాన్ని సాధించింది. దీన్ని గుర్తించి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారుడాక్టర్ యోగ నారాయణ గారికి, కమిటీ అధ్యక్షులు కె. శివ దుర్గాప్రసాద్ గారికి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లు అందజేశారు. వాటిని శ్రీ కృష్ణమూర్తి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా అందించడం ఈ వేడుకకు ప్రత్యేకతను చేకూర్చింది.

## శస్త్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**అలరించిన విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు**

**పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయి..**

**పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్**



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 09 :** ప్రకృతినే పరమాత్మగా భావించే సనాతన ధర్మంలో ప్రకృతి ఆరాధనకు నిర్దిష్టమైన సంప్రదాయాలు సువ్యవస్థితమయ్యాయి. ఆ సంవిధానంలోనిదే ఆషాఢ మాసం బోనాలు..అమ్మ ఇచ్చే అనుగ్రహ ఫలితాల్ని బట్టి జానపదులు శక్తిరూపాలకు పేర్లు నిర్ణయించుకున్నారు. ఈ శక్తిమాతలకు ఆషాఢంలో సభక్తికంగా ఆహారపదార్థాల్ని నివేదించే సంప్రదాయం బోనాల వేడుకగా తెలంగాణలో స్థిరపడింది.. అందులో భాగంగానే హుజురాబాద్ విద్యానగర్ లోని శస్త్ర పబ్లిక్ పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగ వల్లులు, పూలతో అందంగా అలంకరించారు.విద్యార్థులు బోనం కుండలను ఇంటి వద్దనే అందంగా అలంకరించుకొని పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ, పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ సంగీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలసిన ఆత్మ చైర్మన్



**ముధోల్:జూలై 09:తెలంగాణ సేన న్యూస్.** ఇటీవల బైంసా ఆత్మ కమిటీ చైర్మన్ గా వివేకానంద ఎన్నిక య్యారు. దీంతో బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ అభిలాష అభినవ్ ను భైంసా మార్కెట్ కమిటీ ,ఆత్మ కమిటీ చైర్మన్ లు సిందే ఆనంద్ రావు పటేల్, వివేకానంద, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చాను అంద జేశారు. ఈ సందర్భంగా అర్హులైన ఉన్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లు వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ కు విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లను వెంటనే మంజూరు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగా రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్ , సాయబ్ రావు ఉన్నారు.

## జాతీయ రహదారిపై రాస్తారోకో





**ముధోల్: జూలై 09:తెలంగాణ సేన న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీరును మార్చుకోవాలని కార్మికుల పైన అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలని జిల్లా సిఐటియు అధ్యక్షుడు పోశెట్టి అన్నారు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు, ఆశ, అంగన్ వాడీ కార్యకర్తలు, సమ్మెలో పాల్గొని రాస్తారోకోకు దిగారు. మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు వచ్చి ఐబి దగ్గర సమావేశం నిర్వహించారు. ఆనంతరం స్థానిక ఐబీ నుండి ర్యాలీగా వెళ్లి నయబాది చౌరస్తాలో కొద్ది సేపు రాస్తారోకో నిర్వహించారు. ఆనంతరం సిఐటియు నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పోశెట్టి మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లకు కనీసం వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, పేన్షన్ హక్కు లను కల్పించాలని ఆయన పేర్కొన్నారు. పనిగంటల పెంపును నిరోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గందం లింగన్న , అంగన్ వాడీ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు రేష్మా, ఆరిసియా, విజయ లక్ష్మి, సుజాత,రమా, భూమన్న, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ కు ఘన సన్మానం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా బుదవారం గజ్వేల్ లో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఐవిఫ్ జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ జగ్గయ్యగారి శేఖర్ రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకుని నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి....

**– అదనంగా సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలి**

**– జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల,జూలై 09 (తెలంగాణ సేన ప్రతినిధి** – అనీష్) : ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, సంతృప్త పద్ధతిలో పౌరులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి 10 వేల జనాభాకు ఒక సి.ఎస్.సి సెంటర్ ఏర్పాటు చేయాలని, 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలని అన్నారు. జిల్లాలో 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభాకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీ లలో ప్రత్యేక అవగాహన క్యాంపులను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్?రోల్?మెంట్? లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, ఈ.డి.ఎం. శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు గంజాయి కి బానిసై పెడదారి లో వెళ్ళవద్దు....

**– మంచి దారిలో వెళితేనే మంచి భవిష్యత్తు ఉంటుంది**

**– ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్**





**రాజన్న సిరిసిల్ల,జూలై 09 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్)** : చాలామంది యువకులు గంజాయి కి అలవాటు పడి వారి చదువును వదిలి వారి బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఇల్లంతకుంట మండలం లోని పలు గ్రామాల్లో మరియు మండల కేంద్రంలో గంజాయి సరఫరా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే వర్షాలు గత కొన్ని రోజులుగా కురవడం వల్ల వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించడం మంచిదని, వర్షపు నీరు గుంతల్లో ఉండడం వలన గుంతలు ఏర్పడక పడి పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతుంది. కాబట్టి తప్పకుండా హెల్మెట్ ధరించడం మంచిదని అలాగే తల్లి దండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా చూసుకోవాలని కొంతమంది 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఫోన్లో ఆన్లైన్ యాప్ లు డౌన్లోడ్ చేసి బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు అని అందుకే తల్లి దండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించి వారినీ చదువుకునే విధంగా చూసుకోవాలని అన్నారు.ద్విచక్ర వాహనము లు ముఖ్యంగా చిన్న పిల్లలకు మైనర్లకు ఇవ్వరాదని తప్పకుండా ఎవరైనా కూడా లైసెన్స్, ఇన్సూరెన్తో పాటు హెల్మెట్ ధరించి ఉండాలని ఒకవేళ ప్రమాదం జరిగితే ఇవి అన్ని ఉన్న కూడా లైసెన్స్ లేకుంటే ఇన్సూరెన్ వర్తించదని కాబట్టి వాహనదారులు ఇవి అన్ని కలిగి ఉండాలని ప్రతి రోజు కూడా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది, కాబట్టి ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని అలాగే ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక సరఫరా చేస్తుంది కాని కొంతమంది ట్రాక్టర్ల యాజమానులు వాటిని పక్కదారి పట్టించడం జరుగుతుంది అని మా దృష్టి కి రావడం జరిగిందని ఎవరైనా పట్టుబడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## నాచారం డైరెక్టర్ దేశపతి ఉషశ్రీ రాజశేఖర్ శర్మకు ఘన సన్మానం



**తెలంగాణ సేన,** నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన శ్రీమతి దేశపతి ఉషశ్రీ రాజశేఖర్ శర్మకు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవారంగంలో విశేష కృషి చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న దేశపతి ఉషశ్రీ రాజశేఖర్ శర్మ కు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి ఇలాంటి పదవులు మరెన్నో భవిష్యత్తులో నిర్వహించాలని కోరుకుంటూ వారికి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆ భూములు దళితులకే చెందాలి

**వివేక్ వెంకటస్వామి కి వినతి**




**వికారాబాద్, తెలంగాణ సేన న్యూస్:** : తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ నెంబర్ హెచ్ ఆర్ మోహన్ పర్యవేక్షణలో అర్కతల గ్రామం నవ బ్ పేట మండలం వికారాబాద్ జిల్లా కదలి వచ్చిన అశేష ప్రజానీకంతో కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలసి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గుంజుకున్న దళితుల భూములను ఇండ్ల పట్టాలను వారికే చెందాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ హెచ్ ఆర్ మోహన్ గారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల జంగయ్య గారు. మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి మమత. బేగరి రత్నయ్య గారు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు తదనంతరం మంత్రిగారు మీకు న్యాయం జరిగేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు.

## వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్

**– పేషెంట్లు,సిబ్బందికి అప్రమత్తతపై అధికారుల అవగాహన కార్యక్రమం**



**వేములవాడ,జూలై 09 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బందిలో అప్రమత్తత పెంచేందుకు అధికారులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే ఎలా స్పందించాలి,రోగులను ఎలా సురక్షితంగా తరలించాలి, ఎమర్జెన్సీ సిగ్నల్స్ను ఎలా వినియోగించాలి వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.మాక్ డ్రిల్ ద్వారా ఆసుపత్రి సిబ్బందికి ప్రాణాలను రక్షించే పద్ధతులు ప్రత్యక్షంగా చూపించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్,వైద్యులు, నర్సులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.అగ్నిప్రమాద సమయంలో వేగంగా,సమర్థంగా స్పందించగలగడం అనేది ప్రాణాలను రక్షించడంలో కీలకం అని అధికారులు ఈ సందర్భంగా అన్నారు.ఇలాంటి డ్రిల్లులు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఫైర్ సేఫ్టీపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## బస్సులు ఆగకపోవడంతో రోడ్డెక్కిన ప్రజలు

**– బోయినిపల్లి మండలంలో ధర్నా,పోలీసుల హామీతో విరమణ**



**బోయినిపల్లి,జూలై 09 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** బోయినిపల్లి మండలంలోని కొదురుపాక, నీలోజిపల్లి గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు ఆగకపోవడం వల్ల తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్న స్థానికులు మంగళవారం రోడ్డెక్కారు. ప్రయాణికులుగా ప్రతిరోజూ స్కూల్, కాలేజీలు, ఉద్యోగాల కోసం ప్రయాణించే వందలాది మంది గ్రామస్తులు, బస్సుల నిలుపుదల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల రహదారిపై బస్సులు నిత్యం వెళ్లిపోతున్నప్పటికీ, ఈ రెండు గ్రామాల్లో బస్సులు ఆగకపోవడం అభ్యంతరకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్థులు రోడ్డుపై బస చేసి ధర్నాకు దిగారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనాలకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గ్రామస్థులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్సై గ్రామస్తులను ఓదార్చుతూ, తొందరలోనే ఆ మార్గంలో బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. దీంతో హామీ పట్ల విశ్వాసం వ్యక్తం చేసిన గ్రామస్థులు ధర్నాను విరమించారు. ప్రజల శ్రేయస్సు కోసం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సంబంధిత అధికారులను మరోసారి కోరారు.

# విద్యార్థులకు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు



**– మంద రాజేందర్**

**వేములవాడ,జూలై 09 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** వేములవాడ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ విద్యార్థి దినోత్సవం (ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పూర్వ ఏబీవీపీ నాయకులు మంద రాజేందర్ మాట్లాడుతూ 1949 జూలై 9న ప్రారంభమైన ఏబీవీపీ, ఎంతోమంది విద్యార్థి నాయకులు, సంఘ విద్రోహ శక్తుల చేతిలో బలైనప్పటికీ, 77 సంవత్సరాలుగా గుండెల నిండా దేశభక్తిని నింపుకొని, కాగడ జెండాను భుజాన ఎత్తుకొని, జాతీయ భావాలతో అవిశ్రాంతంగా విద్యార్థుల సమస్యలపై దేశ వ్యతిరేక శక్తులపై నిరంతరాయంగా పోరాడుతుందని,రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ లో అధిక సంఖ్యలో విద్యార్థులు సభ్యత్వాలు తీసుకొని దేశ సేవలో ముందుకు కదలాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గంగిపల్లి స్వామి, ఏబీవీపీ నాయకులు చింతలకోటి వికాస్ గౌడ్, అరవింద్, వంశీ, శ్రీనివాస్, కరుణాకర్, శశిధర్,100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్లంముక్కతో ఎన్నో సమస్యలు దూరం

## వీటితో కలిపి తింటే సూపర్ బెనిఫిట్స్!

## బీపీ, రక్తహీనత, అజీర్తి నెలసరి సమస్యలకు చెక్

## విటమిన్లతో పాటు అనేక ఖనిజాలు పుష్కలం!



జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం సమస్య వేధిస్తోందా? దానికీ బెల్లమే పరిష్కారం! నెలసరి నొప్పులతో బాధపడుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కాని అనారోగ్యమంటూ ఉండదంటే అది అతిశయోక్తి కాదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఫలితంగా ఆయా ఆరోగ్య సమస్యల్ని తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని వెల్లడిస్తున్నారు. అజీర్తి దగ్గర నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం నుంచి చనుబాలు ఉత్పత్తి చేసే దాకా ఇలా ప్రతి ఒక్కటీ బెల్లంతో ముడిపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బెల్లంలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బి-కాంప్లెక్స్, సి, డి 2, ఇ వంటి విటమిన్లు నిండి ఉన్న బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. దీని వల్ల బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడం, రక్తహీనతను తగ్గుతుందని వివరిస్తున్నారు.

### బెల్లం నెయ్యి

ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు. బెల్లంంధని యాలు: ఇలా తీసుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నొప్పుల నుంచి విముక్తి పొందచ్చు. ఇంకా స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయట.

### బెల్లం సోంపు

ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాకుండా దంతాలపై పాచి పేరుకుపోకుండా చూసుకోవచ్చు.

### బెల్లం మెంతులు

ఇలా రెండు కలిపి తీసుకుంటే జుట్టు ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. కుదుళ్లు దృఢంగా మారడమే కాకుండా.. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్తపడచ్చు.

### బెల్లం గోంద్

ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా ఉపకరిస్తుందని నిపుణులు అంటున్నార. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు.

### బెల్లం అలీవ్ గింజలు

మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడ్పడుతుందని తెలిపారు. ఇక చర్మంపై ఏర్పడిన పిగ్మెంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుందని వివరించారు.

### బెల్లం నువ్వులు

ఈ రెండింటిని కలిపి తినడం వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

### బెల్లంంపల్లీలు

శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయడానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు.

బెల్లంంపసుపు: ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు.

బెల్లంంశొంఠి పొడి: వీటిని కలిపి తినడం వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఇంకా శరీరంలోని వాపును తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.

# 'ఇవి తింటే యూరిక్ యాసిడ్ తగ్గిపోతుంది'

## బెస్ట్ రిజల్ట్స్ కోసం ఎప్పుడు తినాలి ?

## ఈ 6 పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ తగ్గతుందట!

## ఎలా తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయో తెలుసా ?

ఈ మధ్య కాలంలో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల నొప్పితో పాటు గౌట్, కిడ్నీల్లో రాళ్లు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక మందులతో పాటు ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు.. యూరిక్ యాసిడ్ స్థాయులను తగ్గేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి వాటిని ఎప్పుడు, ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.యూరిక్ యాసిడ్ఎలా ఏర్పడుతుంది.మనం రోజూ తీసుకునే ఆహారంలోని ప్రొటీన్ల నుంచి ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం చెంది యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడూ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్ని సందర్భాల్లో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి కాగా, అంతే స్థాయిలో మూత్రం ద్వారా సరిగ్గా బయటకు వెళ్లనప్పుడు సమస్య వస్తుంది. యూరిక్ యాసిడ్ విసర్జన సరిగ్గా జరగక అది రక్తంలోని నిలిచిపోతుంది. అలా నిలిచిపోయిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్? యూరిసిమియాకు దారి తీస్తుంది.



**వాల్ నట్స్ :** ఇందులో పుష్కలంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వాపు, నొప్పిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా యూరిక్ యాసిడ్‌ను తొలగించి కిడ్నీ పనితీరును మెరుగపరచడంలోనూ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు.2-3 వాల్ నట్స్‌ను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. అనంతరం పరగడుపునే తినవచ్చని లేదా స్మూతీలు, సలాడ్?తో పాటు తీసుకోవాలని చెబుతున్నారు.

**పిస్తా :** పిస్తాల్లో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి యూరిక్ యాసిడ్, వాపు పెరిగేందుకు కారణమైన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తో పోరాడుతుందని వివరిస్తున్నారు. ఇంకా ఇందులోని ఆరోగ్యకరమైన పోషకాలు జీర్ణక్రియను మెరుగపరచడంలో సాయపడతాయని తెలిపారు.సుమారు 15 పిస్తాలను ఉదయాన్నే తినాలని చెబుతున్నారు. అయితే, వీటిని వేయించకుండా, ఎలాంటి ఉప్పు లేకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉప్పుతో తీసుకుంటే కిడ్నీ పనితీరుపై చెడు ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

**బాదం :** బాదంలో జీర్ణక్రియను పెంచే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను అదుపులో పెట్టే మెగ్నీషియం పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును పెంచుతుందని వివరిస్తున్నారు.5-6 బాదంను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటి పొట్టును తీసి ఖాళీ కడుపుతో తినాలని చెబుతున్నారు. అలా తినలేకపోతే మిక్సీ పట్టి పాలల్లో లేదా ఓట్ మీల్‌లో కలిపి తాగాలని అంటున్నారు.

**జీడిపప్పు :** మెగ్నీషియంతో పాటు హెల్దీ ఫ్యాట్ లభించే అద్భుతమైన పదార్థాల్లో జీడిపప్పు ఒకటి. ఇవి వాపును తగ్గించడంతో పాటు జీర్ణక్రియను పెంచడంలో సహాయ పడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇందులో ప్యూరిన్స్ తక్కువగా ఉండడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 4-5 జీడిపప్పులను ఎలాంటి ఉప్పు లేకుండానే తినాలని చెబుతున్నారు. వీలైతే ఇతర నట్స్‌తో తీసుకుంటే సమతుల పోషకాలు అందుతాయని తెలిపారు.

**డేట్స్ (ఖర్జూర) :** ఇందులో ఫైబర్, పొటాషియం లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రెండూ యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంకా సహజంగానే శక్తిని పెంచేలా చేస్తుందని వివరిస్తున్నారు.ఉదయాన్నే 1-2 డేట్స్ నేరుగానే తినాలని లేదా స్మూతీలు, సలాడ్‌లో కలిపి తీసుకోవచ్చని చెబుతున్నారు.


**బ్రెజిల్ నట్స్ :** ఇందులో వాపును తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్న సెలీనియం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఇది యూరిక్ యాసిడ్?ను బయటకు పంపి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని వివరిస్తున్నారు.రోజూ 1-2 బ్రెజిల్ నట్స్ తినాలని.. అతిగా తింటే సెలీనియం శరీరానికి హానికరమని అంటున్నారు. ఉదయాన్నే నేరుగా లేకపోతే గ్రైండ్ చేసి తీసుకోవచ్చని చెబుతున్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# షుగర్ పేషెంట్లు ఈ 6 పండ్లను అసలు తినకూడదట!

## గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువుంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట!

### ఇవి ఎక్కువగా ఉండే పండ్లు

ప్రతి రోజు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ, మధుమేహంతో బాధపడే వారు మాత్రం పండ్లు తినాలంటే భయపడుతుంటారు. పండ్లలో చక్కెరస్థాయి ఎక్కువగా ఉంటుందని.. వాటిని తింటే రక్తంలో షుగర్ స్థాయులు పెరుగుతాయని భయపడుతుంటారు. ముఖ్యంగా కొన్ని పండ్లను తీసుకుంటే మాత్రం చక్కెర స్థాయులు పెరుగుతాయని



నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2002లో అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది. ఈ నేపథ్యంలోనే ఆ పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం రోజూ తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అంటుంటారు. తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 56-69 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌గా విభజిస్తుంటారు. అయితే, మధుమేహం ఉన్నవారు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తక్కువగా తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. (రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

**పుచ్చకాయ :** వేసవిలో వచ్చే పుచ్చకాయలో అనేక పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇందులో 72-80 వరకు గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని.. ఫలితంగా ఎక్కువ షుగర్ స్థాయులు ఉంటాయని తెలిపారు. అందుకే దీనిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అరటి**: సీజన్?తో సంబంధం లేకుండా ఉండే అరటిలో పండిన శాతం ఆధారంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అరటి కాయలో 42-62 వరకు ఉంటుందని.. పండిన తర్వాత ఇంకా ఎక్కువగానే ఉంటుందని వివరిస్తున్నారు. అందుకే వీటిని తక్కువగా తినాలని సూచిస్తున్నారు.

**పైనాపిల్:** ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. అందుకే తక్కువ మోతాదులో తినాలని సూచిస్తున్నారు.


**మామిడికాయ:** వేసవిలో మాత్రమే లభించే మామిడికాయ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. దీంతో ఎక్కువగా తింటుంటారు. ఇందులో 51-60 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని, ఫ్రక్టోజ్, సూక్రోజ్ శాతం సైతం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. చక్కెర స్థాయులు పెరగకుండా ఉండాలంటే దీనిని తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష:** ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుందని.. కానీ చిన్నగా ఉండడం వల్ల ఎక్కువగా తీసుకుంటామని అంటున్నారు. ఫలితంగా చక్కెర స్థాయులు పెరుగుతాయని చెబుతు న్నారు. అందుకే వీలైనంత తక్కువగా ద్రాక్షను తినాలని సూచిస్తున్నారు.

**చెర్రీలు:** చెర్రీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయులు రకరకాలుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీలైనంత తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచ నలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇవి తింటే స్ట్రోక్ వచ్చే ఛాన్స్ తక్కువట





మీకు 30 ఏళ్లు దాటాయా? అయితే మీరు తినే ఆహారంలో ఈ పదార్థాలు చేర్చుకుంటే మంచిదట! వీటిని మీ డైట్?లో జతచేసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు చెబుతున్నారు. మన జీర్ణవ్యవస్థకు మెదడు ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉందని 18వ శతాబ్దంలోనే శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే వాటిపైన మరింత అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా.. మెదడు ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో పరిశీలించారు. ఇందులో శరీరంలోని రెండు ప్రధాన భాగాలైన జీర్ణవాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మధ్య పరస్పర కమ్యూనికేషన్ జరిగినట్లు తేల్చారు. ప్రోబయాటిక్స్ గుణాలున్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి మెదడును రక్షిస్తుందని వెల్లడించారు.మరోవైపు జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. 2025లో అనే అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య ఉన్న సంబంధంపై చైనాకు చెందిన ఫుడాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేష్ సర్వేలోని డేటాను సేకరించి పరిశీలించారు. ఇందులో 20ఏళ్లు దాటిన వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న 48,677 మంది వివరాలు సేకరించారు. వీరికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంచే అవకాడోలు, బ్రకోలీ, కాఫీ, శనగలు, క్రాన్?బెర్రీలు, డెయిరీ పదార్థాలు, సోయా, తృణధాన్యాలు ఆధారంగా ఎక్కువ స్కోర్లు ఇచ్చారు. దీంతో పాటు ప్రాసెస్ చేసిన ఆహారం, మాంసం తీసుకున్నవారికి తక్కువ స్కోర్లు ఇచ్చి విభజించారు. ఇందులో 20-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో ఎలాంటి మార్పులను గమనించలేదని పరిశోధకులు వెల్లడించారు. అదే 30 ఏళ్లు దాటినవారిలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. స్ట్రోక్ వచ్చే అవకాశం తగ్గినట్లు కనిపెట్టారు. ముఖ్యంగా ఆకుకూరలు, వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారం తినేవారిలో స్ట్రోక్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని తెలిపారు.మరోవైపు జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని 2022లో అధ్యయనంలో తేలింది. జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల సమతుల్యంగా లేకపోవడం వల్ల హైపర్ టెన్షన్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇవన్నీ దీర్ఘకాలంలో స్ట్రోక్?కు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయుల, జీర్ణక్రియ సమస్యల వల్ల మెదడులో రక్తం గడ్డకట్టే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

# రోజూ ఇవి వాడితే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్

## పెయిన్ కిల్లర్స్ అతిగా వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్

## కిడ్నీలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి. ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలు, శరీరంలో జరిగే జీవక్రియలో ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి ఆరోగ్యంగా ఉండేలా కిడ్నీలు సాయంచేస్తాయి. అయితే, ఇటీవల కాలంలో అనేక కారణాల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం, అధిక రక్తపోటు అని చాలా మంది అనుకుంటారు. కానీ, రోజూవారీ జీవితంలో ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల కూడా మన మూత్ర పిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఫెయిర్ నెస్ క్రీమలు: చాలా మంది ఉపయోగించే ఫెయిర్ నెస్ క్రీముల వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో మెలనిన్ ఉత్పత్తిని అడ్డుకునేందుకు వాడే హానికారక మెర్క్యురీ అధికంగా ఉంటుందని.. దీనిని చర్మం గ్రహించడం వల్ల శరీరంలోకి చేరి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని వెల్లడించారు. దీర్ఘకాలం పాటు మెర్క్యురీతో కూడిన సౌందర్య ఉత్పత్తులను వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకోసమే ఇలాంటి ఉత్పత్తులు కొనేముందు అందులోని పదార్థాలను చూడాలని.. అవసరమైతే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు.

**హెర్బల్ సప్లిమెంట్లు :** హెర్బల్ సప్లిమెంట్లను పార్మా మందులకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు చాలా మంది. అయితే, వీటిపై నేచురల్, హెర్బల్ అని పెట్టినా సరే.. సరిగ్గా పరీక్షించకపోవడం వల్ల కొన్ని ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు కలిపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆర్సనిక్, లెడ్, మెర్క్యురీ వంటి విషపూరిత పదార్థాలను వాడడం వల్ల అవి శరీరంలో పేరుకుపోయి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. అందుకే హెర్బల్ ఉత్పత్తులను వాడే ముందు డాక్టర్లను సంప్రదించాలని.. మంచి పేరున్న బ్రాండ్ ఉత్పత్తులను వాడాలని సూచిస్తున్నారు.


**పెయిన్ కిల్లర్స్ :** మనలో చాలా మంది తల, కండరాల నొప్పులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నేరుగా షాపునకు వెళ్లి పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. అయితే, ఈ మందులు స్వల్పకాలం నొప్పిని తగ్గించినా.. దీర్ఘకాలంలో అనేక ఇబ్బందులను తెస్తాయని నిపుణులు వెల్లడించారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వీటిని తరచూగా తీసుకోవడం వల్ల కిడ్నీలకు రక్త సరఫరాను తగ్గి ఫలితంగా కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

**గ్రీన్ టీ :** ప్రపంచంలోనే ఆరోగ్యకరమైన పానీయాల్లో గ్రీన్ టీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటుంటారు. కానీ, గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల (రోజుకు అర లీటర్ కంటే ఎక్కువ) కిడ్నీలు ఫెయిల్ అవుతాయని మీకు తెలుసా? ఇందులో ఉండే ఆక్సలెట్స్.. క్యాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయని వెల్లడించారు. అలా అని మొత్తంగా గ్రీన్ టీని మానేయాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని సూచిస్తున్నారు. మీకు ఇప్పటికే కిడ్నీలో రాళ్లు సమస్య ఉంటే తక్కువ మోతాదులో తాగాలని సలహా ఇస్తున్నారు.

**ప్రొటీన్ సప్లిమెంట్లు :** పోషకాహార లోపం ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు వ్యాయామంలో భాగంగా ప్రొటీన్ సప్లిమెంట్లను తీసుకుంటారు. కండరాలు పెరగడానికి చాలా మంది పౌడర్లు, షేక్స్ తీసుకుంటారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ప్రొటీన్లను ఫిల్టర్ చేసే బాధ్యత కిడ్నీలపై ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల వాటిని ఫిల్టర్ చేయలేక కిడ్నీపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని వివరించారు. అందుకే వీటిని మరీ ఎక్కువగా కాకుండా.. తగిన మోతాదులో తీసుకోవాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులు: కొంతమంది తరచూగా హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుంకుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే కొన్ని ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే, ఇందులో ఉండే గ్లైయాక్లాలిక్ యాసిడ్ చర్మం ద్వారా శరీరంలోకి చేరి కిడ్నీలను దెబ్బ తీస్తాయని వెల్లడిస్తున్నారు.



# వైరస్‌లు క్యాన్సర్ కారకాలు



శరీరంలో ఏదైనా భాగంలో కణాల పెరుగుదల అదుపులేకుండా పెరిగి ఇతర భాగాలకు వ్యాపించడాన్ని క్యాన్సర్‌గా పేర్కొంటారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది ప్రజల అనారోగ్యానికి, మరణాలకు క్యాన్సర్ ప్రధాన కారణంగా ఉంటున్నది. ఇప్పుడు ఇతర కారకాలతోపాటు వైరస్‌లు కూడా కొన్ని రకాల క్యాన్సర్లను కలగజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్టు ఆరోగ్య రంగ నిపుణులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైరస్‌లు క్యాన్సర్‌ను ఎలా కలగజేస్తాయి, వాటిని నిరోధించడానికి ఎలాంటి వ్యూహాలను అనుసరించాలో అవగాహన ఉండాలి. ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే అతి సూక్ష్మ అంటురోగాల కారకాలే వైరస్‌లు. ఇవి బయటి వాతావరణంలో నిర్జీవులుగా ఉంటాయి. ఒకసారి జీవిలో ప్రవేశించాయంటే ఆ జీవి కణాల్లో అభివృద్ధి చెందుతూ జీవ లక్షణాలను ప్రదర్శిస్తాయి. అయితే, కొన్ని రకాల వైరస్‌లు అవి ఆశ్రయించిన (హోస్ట్) జీవి కణాల పనితీరులో కలిసిపోయేలా మార్పుచెందుతాయి. దీనివల్ల కణాల సాధారణ విధుల్లో అవాంతరాలు ఏర్పడతాయి. ఇలాంటి వాటిలో 'ఆంకోజెనిక్' లేదా 'ట్యూమర్ వైరస్‌లు'గా పిలిచే అనేక వైరస్‌లు మనుషుల శరీరంలో క్యాన్సర్ అభివృద్ధికి కారణంగా ఉంటాయి. వీటిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లు (హెచ్‌బీవీ, హెచ్‌సీవీ), లాలాజలం, ఇతర శరీర ఫ్లూయిడ్ల ద్వారా వ్యాపించే 'ఎప్‌స్టీన్ బార్ వైరస్' (ఈబీవీ), హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్ (హెచ్ఐవీ) లాంటివి ప్రసిద్ధి చెందిన క్యాన్సర్ కారక (ఆంకోజెనిక్) వైరస్‌లుగా ఉన్నాయి. ఈ వైరస్‌లు క్యాన్సర్‌కు దారితీసే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కాకపోతే అవి వ్యాపించే విధానం మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. ఉదాహరణకు, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఆంకోప్రొటీన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది కణం పనితీరు సాఫీగా సాగిపోయే ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. నియంత్రణ లేకుండా కణాలు పెరిగిపోయే క్రమాన్ని ప్రోత్సహిస్తుంది. చివరికి ప్రాణాంతకమైన క్యాన్సర్ అభివృద్ధి చెందడానికి దారితీస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి, సి వైరస్‌లు కూడా దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమవుతాయి. హెపటో సెల్యులర్ కార్సినోమా అనే క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును పెంచుతాయి. రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వ్యక్తులలో, హెచ్ఐవీ సోకిన వారిలో వైరస్ సంబంధిత క్యాన్సర్లు అభివృద్ధి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

### రోగాల భారం...

ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో క్యాన్సర్ ముప్పు వైరల్ ఇన్ఫెక్షన్లతో ముడిపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనాల ప్రకారం సంవత్సరానికి ఇరవై లక్షలకుపైగా క్యాన్సర్ కేసులు క్యాన్సర్ కారక వైరస్‌లతో (ఆంకోజెనిక్ వైరస్‌లు) సంబంధం కలిగి ఉన్నాయి. దాదాపు 90 శాతం గర్భాశయ క్యాన్సర్లకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), కాలేయ క్యాన్సర్లలో ఎక్కువ భాగం హెపటైటిస్ బి (హెచ్‌బీవీ), హెపటైటిస్ సి (హెచ్‌సీవీ)లు కారణం అవుతున్నాయి. అయితే, వైరస్ ఇన్ఫెక్షన్లు, వాటి కారణంగా క్యాన్సర్లు రాకుండా నివారించడంలో ప్రభుత్వాలు చేపట్టే ప్రజా ఆరోగ్య కార్యక్రమాలే కీలకపాత్ర పోషిస్తాయి.

### నివారణకు బహుళ నమూనా...

వైరస్‌ల వల్ల అభివృద్ధి చెందే క్యాన్సర్లను నిరోధించడానికి ఆయా రకాల వైరస్‌ల వ్యాప్తిని తగ్గించడం, టీకాలు వేయడం, ముందుగానే స్క్రీనింగ్ పరీక్షలు చేయడం, ఇన్ఫెక్షన్లకు తగిన చికిత్స అందించడం వంటి బహుళ నమూనా (మల్టీ మోడల్) విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది.

### టీకాలు (వ్యాక్సినేషన్)...

క్యాన్సర్ నివారణలో టీకాలు ప్రభావవంతంగా పనిచేస్తాయని రుజువైంది. మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ క్యాన్సర్‌పై పోరాటానికి హెచ్‌పీవీ టీకా సమర్థంగా పనిచేస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి వైరస్‌తో వ్యాపించే కాలేయ క్యాన్సర్ ప్రాబల్యాన్ని తగ్గించడంలో హెపటైటిస్ బి టీకాలు ప్రభావవంతమైన పరిష్కారంగా చెప్పొచ్చు. ప్రజారోగ్య ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్న వయసులోనే అవసరమైన టీకాలు వేయించుకోవడం, అధిక టీకా రేట్లు నమోదు కావడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి.

### స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు...

గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు పాప్ స్మియర్ టెస్ట్, హెచ్‌పీవీ పరీక్షలు చేయించుకోవడం వంటివి వైరస్‌లతో వచ్చే క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు ఉపకరిస్తాయి. ముఖ్యంగా ముప్పు ఎక్కువగా ఉన్న వారి విషయంలో క్యాన్సర్ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయి. చికిత్సను సులభతరం చేస్తాయి.

### యాంటీవైరల్ థెరపీ...

హెపటైటిస్ బి వైరస్, హెపటైటిస్ సి వైరస్ వంటి దీర్ఘకాలిక వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీవైరల్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటితో వైరస్ స్థాయిలను సమర్థంగా తగ్గించుకోవచ్చు. ఆ విధంగా క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును కూడా తగ్గించవచ్చు. హెపటైటిస్ సి చికిత్సలో ప్రత్యక్షంగా పనిచేసే డైరెక్ట్ యాక్టింగ్ యాంటీవైరల్ ఏజెంట్ల పురోగతి పూర్తి వైరస్ నిర్మూలనకు, క్యాన్సర్ తగ్గడానికి అవకాశం ఇస్తుంది.

### ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు...


వైరస్‌లు, కాన్సర్ల మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజలకు తెలియజేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయి. అంటువ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయి, టీకాల ప్రాముఖ్యం, వ్యాధుల బారినపడటాన్ని తగ్గించడానికి సురక్షిత చర్యలు తీసుకోవడం వంటివి ఈ వ్యాధుల ప్రభావాన్ని బాగా తగ్గిస్తాయి. వ్యాధి నిరోధకత పెంపు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇన్ఫెక్షన్లు సులభంగా సోకుతాయి. కాబట్టి ఇమ్యూనిటీ బలహీనంగా ఉన్నవాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా హెచ్ఐవీ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థ ఉన్న సమూహాలు ఎదుర్కొనే ముప్పును తగ్గించడానికి తగిన టీకా కార్యక్రమాలు, స్క్రీనింగ్ చర్యలు దోహదపడతాయి. వైరస్‌లు సాధారణ జలుబు మొదలుకుని క్యాన్సర్ల వ్యాప్తి వరకు ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారకాలుగా ఉంటాయి. ఈ సవాలును సమర్థంగా ఎదుర్కోవడానికి వివిధ రంగాల నుంచి సమష్టి కృషి అవసరమవుతుంది. వైరస్ ప్రేరిత, వైరస్ సంబంధిత క్యాన్సర్లను నివారించడంలో టీకాలు, స్క్రీనింగ్, యాంటీవైరల్ థెరపీలు కీలకమైన అంశాలు. ఈ రక్షణ చర్యలపై ప్రభుత్వాలు, ఆరోగ్య రంగ సంస్థలు దృష్టి సారించడం ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితులను కూడా మెరుగుపర్చుకోవచ్చు. అయితే, వైరస్‌లు, క్యాన్సర్ల మధ్య పరస్పర చర్యలపై అంతర్జాతీయంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. కాబట్టి, క్యాన్సర్లను నివారించే దిశగా ఔషధాలు, చికిత్సలు అభివృద్ధి చేసే దిశగా నిరంతర అధ్యయనం, కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

# గుండెల్ని పిండే కాలుష్యం



భారతీయ నగరాల్లో పెరిగిపోతున్న వాయు కాలుష్యం వల్ల గుండెజబ్బులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తున్నది. వాయుకాలుష్యం ఇతరులకంటే గుండె జబ్బులున్నవారికి మరింత ప్రాణాంతకమని అమెరికా పరిశోధకులు గుర్తించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంస్థలతో కలిసి ఇంటర్‌మౌంటెన్ హెల్త్ సంస్థకు చెందిన పరిశోధకులు వాయు కాలుష్యం వల్ల ఆరోగ్య దుష్ప్రభావాలపై అధ్యయనం నిర్వహించారు. క్యూబిక్ మీటర్ గాలిలో 7 నుంచి 20 మైక్రోగ్రాముల కాలుష్య కారకాలు ఉన్న ఢిల్లీ మరికొన్ని నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహించారు. గాలి కాలుష్యం 2.5 పీఎం స్థాయిలో ఉన్న ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు, గుండె జబ్బుతో బాధపడే వారి నుంచి రక్త నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. వాయు కాలుష్యం వల్ల గుండె జబ్బు బాధితుల రక్త నమూనాల్లో అనేక అనారోగ్యకారకమైన మార్పులు గుర్తించారు. గుండె జబ్బులు ఉన్నవాళ్ల రక్త నమూనాల్లో ఇన్‌ఫ్లమేటరీ బయోమేకర్స్ (%జజూ27, ×ూ%-18) చాలా ఎక్కువగా ఉన్నాయని తేలింది. గుండె జబ్బులు లేనివాళ్లలో ఏ మార్పూ కనిపించలేదు. హృద్రోగులు వాయు కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం చెబుతున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే గుండెకు అంత మంచిది.

# కాళన్న స్ఫూర్తి ఎక్కడ?



'పాలనాధికారం దుర్వినియోగం చేసే/ గుండాలకు నేను ద్రోహినే/ అన్యాయాన్నెదిరించడం/ నా జన్మహక్కు నా విధి' అన్న కాళోజీని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వాన్ని చాటే నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలకూ, ప్రాజెక్టులకు ఇంకా మరెన్నింటికో తెలంగాణ కీర్తి పతాకలు, స్ఫూర్తి ప్రతీకలుగా నిలిచిన మహానుభావుల పేర్లు పెట్టారు. కుమ్రంభీం, జయశంకర్‌సార్, కాళోజీ వంటి తెలంగాణ పోరాట పటిమకు, తెగువకు మారుపేరైన మహోన్నతుల పేర్లను నిత్య స్మరణీయాలుగా మార్చి నిజమైన నివాళి ఘటించారు. ఆ కోవలో రూపుదిద్దుకున్నదే వరంగల్‌లోని కాళో జీ కళాక్షేత్రం. ఏకశిలా నగరానికి సిగలో పువ్వులా సువిశాలమైన ప్రాంగణంలో మహా సభావేదిక నిర్మాణానికి కేసీఆర్ ప్రణాళికలు వేశారు. ఆ ప్రాంగణంలోనే కాళన్న నిలువెత్తు విగ్రహం చేయించారు. ప్రారంభోత్సవమే తరువాయి అన్న తరుణంలో సర్కారు మారింది. దాదాపుగా పూర్తయిన భవనానికి రంగులు, సున్నాలు వేసి అట్టహాసాలు చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే ఇదివరక టి సర్కార్ పూర్తిచేసిన రిక్రూట్‌మెంట్‌తో నియామక పత్రాల పంపిణీ పేరిట హంగామా చేసి పేరు కొట్టేయాలని చూసినవాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించగలం? ఇంతకూ కాళోజీ పేరుతో ప్రచారం పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకుల్లో ఆయన స్ఫూర్తి కించిత్తు అయినా ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఏడాది కావస్తున్నా ఒక్కటంటే ఒక్కటి ప్రజానుకూల నిర్ణయం తీసుకున్నారా? ఒక్క మంచిపనికి శ్రీకారం చుట్టారా? అంతదాకా ఎందుకు, ఏ అస్తిత్వం కోసం కాళోజీ లాంటి మహానుభావులు కొట్లాడారో దానినైనా కాపాడుతున్నారా? తెలంగా ణ పొడే గిట్టని పరాయి పాలకుల ముందు మోకరిల్లుతున్నారు. నీటి హక్కులను కాటగలుపుతున్నారు. ఇదంతా చాలదన్నట్టుగా ఆనవాళ్లు చెరిపేస్తామని ఎగిరెగిరి పడుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం కేసీఆర్ ఆనవాళ్లలో ఒకటి కాదా? ఆ మాటకు వస్తే తెలంగాణే కేసీఆర్ అతిపెద్ద ఆనవాలుగా చరిత్రలో నిలిచిపోయింది. చెరిపేస్తే చెరిగిపోవడానికి అది నీటిమీది రాతకాదు, సువర్ణాక్షరం. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయే చేతగాని, అనుభవం లేని పాలకు లు రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నరు. ప్రజాపాలన అంటూ ప్రజాకంట క పాలన తెచ్చారు. ప్రశ్నిస్తే కేసులు అరెస్టులంటూ వేధిస్తూ పోలీసు రాజ్యం చెలాయిస్తున్నారు. కాళోజీ బ్రతికి ఉంటే ఇవన్నీ సహించేవా రా? 'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం.. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర పెడతం' అని గర్జించాడు కదా. అంతేకాదు, తన పేరిట నిర్మించిన ప్రాంగణంలోనే పోలీ సు జులుం ప్రదర్శిస్తే ఊరుకునేవారా? 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వమింకెన్నాళ్లు?' అని ప్రశ్నించిన కాళోజీ నేడు రాష్ట్రాన్నే జైలుగా మార్చి ఎమర్జెన్సీ తరహా పాలన తెస్తే పోనీలే అని సరిపెట్టుకునేవారా? 'మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె.. కాలంబు రాగానె కాటేసి తీరాలె' అని కాళన్న చెప్పింది ఈ తరహా పాలకుల గురించే అన్నది గుర్తుంచుకోవాలి.

# నిజం చెప్పకుంటే అబద్ధమే రాజ్యమేలుతుంది



పోరాటాల గడ్డ మన వరంగల్ ఖిల్లా. తెలంగాణ ఉద్యమ నాదాన్ని శిరస్సుపై మోసి భారతదేశానికి ప్రత్యేక రాష్ట్ర వాంఛను పరిచయం చేసింది మన వరంగల్ జిల్లానే. కాకతీయ రాజులు, సమ్మక్క-సారక్కలు అందించిన వారసత్వంతో%ొ% దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పౌరుషత్వంతో పిడికిలి బిగించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించిన వరంగల్ జిల్లా ప్రజానీకానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నిన్న వరంగల్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు గాను వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యలకు మనందరం సమాధానం చెప్పకపోతే అన్యాయమే రాజ్యమేలుతుంది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నేలా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. ప్రజాకవి కాళోజీ నారాయణరావు ధిక్కార స్వర నినాదంతోటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. ప్రజల ఐక్యతతో అందిపుచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత ప్రజ్వరిల్లాలని మన వరంగల్ ప్రత్యేక భూమిక పోషించింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో త్రినగరాన్ని సుందరీకరించుకున్నాం. ఎన్నో అంతర్జాతీయ పరిశ్రమలను వరంగల్ జిల్లాకు తీసుకువచ్చి, వరంగల్ ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేసిన నేత కేసీఆర్. కానీ, కొందరు మిడిమిడి జ్ఞానంతో వాస్తవాలను, అవాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, చరిత్ర చెరిగిపోదు కదా? కాకతీయ రాజుల చరిత్రను తిరగరాసేలా.. ముందు తరాలకు భవిష్యత్తు రహదారిని పరిచేందుకు గాను కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి రేగుముళ్లతో ఉన్న పొలాలను పచ్చని మాగాణిగా మలిచారు. నాడు ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు ను అణచివేయాలని, రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీ నేడు నీతులు మాట్లాడుతుండటం నీచమైన రాజకీయ చర్యగా భావిస్తున్నా. కాళోజీ నామస్మరణ చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లేదు. నాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు భజనలు చేయడం చూస్తుంటే 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాళో జీ నారాయణరావుకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ నేతృత్వంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగ ల్ జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానం చేశారు. అనుకున్నదే తడవుగా ప్రత్యేక జీవో ద్వారా నిధులను విడుదల చేసి నిర్మాణ పనుల ను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కరోనా మహమ్మారి కారణంగా నిర్మాణ పనులు కొం చెం ఆలస్యమయ్యాయి. కానీ, కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పుడు చంకలు గుద్దుతూ మేమేదో చేశామన్నట్టు ఊకదంపుడు రాతలతో నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది. చెరిపేస్తే చరిత్ర చెరిగిపోతుందా? నిజానిజాలేమిటో ప్రజలకూ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నట్టయితే వెలుగులు విరజిమ్మేలా.. కండ్లు మైమరిచేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప.. రాష్ట్రంలో గత ఏడాది కాలం గా జరిగిన అభివృద్ధి శూన్యం అనేది నూటికి నూరుపాళ్లు నిజం. నాటి ప్రభుత్వ ప్రగతి చక్రాలతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పర్యాటకం, సాంస్కృతిక, ఉపాధి అన్నిరంగా ల్లో కేసీఆర్ తనదైన ప్రత్యేక చొరవను చూపించారు. ఒక్క వరంగల్ జిల్లానే కాదు, రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోయిం ది. కానీ, నేడు రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయి. దశాబ్ద కాలపు అభివృద్ధిపై కారుమబ్బులు కమ్ముకున్నాయి. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పచ్చగా ఉన్న ప్రాంతం ఒక్కసారిగా తీరు మారింది. ఇది నేనొక్కదాన్నే చెప్తున్న వాస్తవం కాదు, రాష్ట్ర పరిస్థితిని చూసిన ప్రజలందరూ ముక్తకంఠంతో ఘోషిస్తున్నది. రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ జిల్లాకు ప్రాణం పోసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం.

హైదరాబాద్ అభివృద్ధికి ఏ మాత్రం తీసిపోకుండా వరంగల్‌కు అంతే ప్రాధాన్యం కల్పించింది తెలంగాణ తొలి ప్రభుత్వం. అభివృద్ధికి చిరునామాగా మారుస్తూ జాతీయ కంపెనీ మెగా టెక్స్‌టైల్ పార్కును సైతం తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిది. అభివృద్ధి పథాన దూసుకువెళ్తున్న తెలంగాణను అణగదొక్కాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఆంధ్రా తొత్తులతో కలిసి కుట్రలు చేసిన విషయం తెలంగాణలోని ప్రతీ పౌరునికి తెలుసు. ఆ కుట్రలను ఛేదించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ఖ్యాతిని గడించి యావత్ ప్రపంచాన్ని మనవైపు తిప్పుకునేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నిరంత రం అభివృద్ధి మంత్రంతో, సంక్షేమ పథకాల తో, ప్రజారంజకమైన పరిపాలనను అంది స్తూ.. సబ్బండ వర్గాలను గుండెకు హత్తుకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఈ ప్రాంత బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలతో దేశానికి వన్నె తెస్తే, ఢిల్లీలో తన చితికి కట్టెపుల్ల కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ పీవీ గురించి మాట్లాడటం మరీ విడ్డూరం. జాతీయ రహదారులకు, తెలంగాణ రాష్ట్ర అంతర్గత రోడ్లను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నే లా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభు త్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని అధిష్ఠానానికి చేరవేయడమే తప్ప అంతకుమించిందేమీ ఉండదు. తెలంగాణ రాష్ట్రం నలువైపులా మరింత అభివృద్ధి సాధించాలంటే అదొక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలుసుకో. మణిపూర్ లాంటి ఘటనలు రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. ఢిల్లీకి డబ్బు ల మూటలు అప్పజెప్పడంతోనే ఆ పార్టీకి సరిపోతున్నది. అధికార జులుంతో, పోలీసు బలగాలతో గిరిజన తండాలపై దాడులు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు తమ భూములను అప్పనంగా అప్పజెప్పాలని రైతులకు సంకెళ్లతో బేడీ లు వేసి, అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రాక్షస ప్రభుత్వం ఇది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ పోలీసు బలగాలతో చేస్తు న్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిపోవడం ఖాయం.

# ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?




దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించిం ది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు. అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి. తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014, అక్టోబర్‌లో బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్చారు. తెలంగాణలోని మిగతా ఐదు జిల్లాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. వాటితోపాటు ఏపీలోని శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు కలిసి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఏర్పడింది. 2016లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనం కావడంతో తెలంగాణలోని రెండు గ్రామీణ బ్యాంక్‌ల స్పాన్సర్ బ్యాంక్ ఒక్కటైంది. స్పాన్సర్ బ్యాంక్ పరంగా గ్రామీ ణ బ్యాంక్‌లు కలిపివేస్తున్నందున టీజీబీ, ఏపీజీవీబీలు రెండు కలిసిపోవాలి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చినందున తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీజీవీబీ శాఖలను టీజీబీలో కలపాలి. అలా కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' పురుడు పోసుకుంటుంది. ఈ ఏడాది మొదట్లోనే రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ అనే ప్రతిపాదనను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెరపైకి తెచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీజీవీబీ ఉండటంతో చర్చ ముందుకు సాగలేదు. ఏపీజీవీబీ శాఖలు రెండు రాష్ట్రాల్లో ఉన్నందున ఆ వాటా లెక్కలను రెండు రాష్ట్రాలు కలిసి తేల్చుకోవాలి. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్రానికి చెందిన 15 శాతం వాటా పరిస్థితి తెలుసుకొని ఉండాలి. కానీ, అలా జరగలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ కాబట్టి హన్మకొండలో ఉన్న ఏపీజీవీబీ ప్రధాన కార్యాలయం తరలిపోతున్నది. పైగా ఏపీలోని గ్రామీణ బ్యాంక్‌లకు కెనరా బ్యాంక్ స్పాన్సర్ కానున్నది. ఏపీజీవీబీ వాటాను తెలంగాణలో ఎస్‌బీఐ, ఆంధ్రలో కెనరా బ్యాంకు పంపకాలు చేసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 10 - 07 - 2025

# 20 రోజుల తర్వాత టెహ్రాన్ ఎయిర్‌పోర్టుకు తొలి విదేశీ విమానం..!




ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర దాడులతో రణరంగంలా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు క్రమంగా చక్కబడుతున్నాయి. తమపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ వైమానిక సేవలను నిలిపివేసిన ఇరాన్.. తాజాగా వాటిని పునరుద్ధరించింది. ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర దాడులతో రణరంగంలా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు క్రమంగా చక్కబడుతున్నాయి. తమపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ వైమానిక సేవలను నిలిపివేసిన ఇరాన్.. తాజాగా వాటిని పునరుద్ధరించింది. 20 రోజుల నిషేధం తర్వాత టెహ్రాన్ లోని ఇమామ్ ఖొమేని అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారిగా విదేశీ విమానం దిగింది. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా వెల్లడించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) నుంచి 'ఫ్లైయింగ్ దుబాయ్' సంస్థకు చెందిన విమానం భారీ భద్రత నడుమ ల్యాండ్ అయినట్లు ఇరాన్ పౌర విమానయాన శాఖ తెలిపింది. ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతల అనంతరం తాజా పరిణామం.. ఇరాన్ వైమానిక రంగం స్థిరత్వం సాధించే దిశగా అడుగులు వేసేందుకు దోహదపడుతుందని పౌర విమానయాన శాఖ అధికార ప్రతినిధి మెహ్‌దీ రమేజానీ వెల్లడించారు. అంతర్జాతీయ విమానాలు ఇరాన్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని క్రమంగా సర్వీసుల సంఖ్యను పెంచుతామని రమేజానీ తెలిపారు. కాగా ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా ఇటీవల ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇరాన్ కూడా అదేస్థాయిలో విరుచుకుపడింది. ఈ క్రమంలోనే ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. 12 రోజుల ఉద్రిక్తతల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలోనే క్రమంగా వైమానిక సేవలు ప్రారంభమవుతున్నాయి.

# బ్లాక్‌బస్టర్ ఫ్రైడే.. ఆర్బీఐ ఎఫెక్ట్, ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా లాభం

ఆర్బీఐ తాజా నిర్ణయాలతో భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ రెచ్చిపోయాయి. ఇవాళ ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా మదుపర్ల సంపద పెరిగింది. ఇక, ఆర్బీఐ తాజా నిర్ణయాలు 9.5లక్షల కోట్ల డబ్బు వ్యవస్థలోకి తీసుకువచ్చాయి. బ్లాక్‌బస్టర్ ఫ్రైడే.. ఆర్బీఐ ఎఫెక్ట్, ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా లాభం

**ఇంటర్నెట్ డెస్క్:** ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు మీథీని బ్లాక్‌బస్టర్ ఫ్రైడే(ని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి తగ్గింపుతో ఇవాళ (జూన్ 6)న భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయంలను తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు, బంగారు రుణాలకు సంబంధించి లోన్-టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85%




కి పెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకు పెరిగాయి.

# వాట్సాప్ డీపీలతో జాగ్రత్త సైబర్ నేరగాళ్లు ఫేక్ వాట్సాప్ డీపీలతో మోసాలు చేస్తున్నారు.



ఈ మోసానికి కేవలం సామాన్యులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, జడ్జీలు, ఆర్మీ అధికారులు.. ఒకరేమిటి.. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టే అవుతుంది. ఉన్నతాధికారులు, ఐఏఎస్‌లు, పోలీసుల పేరుతో మెసేజ్‌లు

**కిందిస్థాయి ఉద్యోగులే టార్గెట్..**

సిటీబ్యూరో, జూలై 4(నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లు ఫేక్ వాట్సాప్ డీపీలతో మోసాలు చేస్తున్నారు. ఈ మోసానికి కేవలం సామాన్యులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, జడ్జీలు, ఆర్మీ అధికారులు.. ఒకరేమిటి.. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టే అవుతుంది. తాజాగా ఐఏఎస్ అధికారిణి డా.జి.సృజన పేరుతో ఒక ఫేక్ వాట్సాప్ ప్రొఫైల్ క్రియేట్ చేసి అధికారులను డబ్బులు అడుగుతూ వేరే నంబర్ల నుంచి మెసేజ్ పెట్టినట్లుగా సైబర్ క్రైమ్ ఆమె పర్సనల్ సెక్రటరీ మణికంఠేశ్ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సృజన పేరుతో నేపాల్‌కు సంబంధించిన ఫోన్ నంబర్‌తో ఒక ఫేక్ ఐడీ క్రియేట్ చేసి ఫేక్ వాట్సాప్ అకౌంట్ రన్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముగ్గురు జిల్లా సంక్షేమ అధికారులకు అర్జెంట్‌గా ఆర్థిక సహకారం అందించాలంటూ ఆమె పేరుతో వచ్చిన మెసేజ్‌లతో అధికారిణి అలర్ట్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. సైబర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ తరహా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇటీవల ఒక జడ్జి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేసి డబ్బులు కొట్టేయగా, ఆర్మీ అధికారి ప్రొఫైల్ పెట్టి డబ్బులు కొట్టేసిన ఘటనలు హైదరాబాద్ నగరంలో జరిగాయి. ముఖ్యంగా సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన పెరగడంతో నేరగాళ్లు పాత పద్ధతుల్లో డబ్బు కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలిసిన వ్యక్తుల ఫొటోలను డీపీలుగా పెట్టుకుని నగదు కొట్టేస్తున్నారు. ప్రముఖులు, పోలీసులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, కుటుంబసభ్యులు, సన్నిహితులు, స్నేహితుల వాట్సాప్ డీపీలతో మెసేజ్‌లు పంపి మోసం చేస్తున్నారు. అత్యవసరంగా డబ్బులు అవసరం పడిందని, ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చానని, పోలీసు కేసులో ఇరుక్కున్నామంటూ ఇలా అబద్ధపు మాటలతో ఏమారుస్తున్నారు. ఈ తరహా మోసాలలో కంపెనీల ఉద్యోగులు, కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులే లక్ష్యంగా జరుగుతున్నాయి.

**డేటా బయటకు పోవడంతోనే ఇలా..**

కొన్ని సంస్థలు హెచ్‌ఆర్, శాలరీల చెల్లింపులు, వివిధ అవసరాలు, సేవలకు థర్డ్ పార్టీ ఏజెన్సీలను ఉపయోగించుకుంటాయి. ఈ ఏజెన్సీలు అవసరాన్ని బట్టి కంపెనీ అంతర్గత విషయాలు, ఉద్యోగుల వివరాలు సేకరిస్తున్నాయి. ఇవి గోప్యంగా ఉంచాల్సిన కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ తరహా మోసాలు జరుగుతున్నాయని సైబర్ పోలీసులు చెప్పారు. ఆయా కంపెనీల ఉద్యోగుల చేతివాటం, డబ్బుకు ఆశ పడటం మూలంగా కంపెనీల డేటా మొత్తాన్ని ఇతరులకు విక్రయిస్తున్నారు. సంస్థల పుట్టుపూర్వోత్తరాలు, ఉద్యోగుల వివరాలు చేజిక్కించుకుంటున్న సైబర్ నేరగాళ్లు ఓపెన్ సోర్స్‌లో ఉండే ప్రముఖుల ఫొటోలను డీపీలుగా పెట్టుకుని వాట్సాప్ ద్వారా గాలం వేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. నకిలీ ఐడీల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎవరైనా నకిలీలు మెసేజ్ చేసినా, కాల్ చేసి ఆర్థిక సహాయం కావాలని అడిగినా, పర్సనల్ వివరాలు పెట్టమన్నా వెంటనే తమకు సమాచారమందించాలని సైబర్ పోలీసులు తెలిపారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( క్రెడిట్ కార్డ్

యూజర్లకు కీలక అప్?డేట్ వచ్చేసింది. జూలై 15 నుంచి మీరు కొత్త రూల్స్ ఎదుర్కోనున్నారు. అయితే మారనున్న రూల్స్ ఏంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఎస్బీఐ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా.. జూలై 15 నుంచి అమల్లోకి కొత్త మార్పులుమీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ కార్డ్ వినియోగిస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే జూలై 15 నుంచి %హదీ×% క్రెడిట్ కార్డ్‌లలో కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు కార్డ్ హోల్డర్లు తమ చెల్లింపులను ఎలా నిర్వహిస్తారు. కార్డ్‌లతో లభించే ప్రయోజనాలను ఎలా ఉపయోగించుకుంటారనే విషయాలపై ప్రభావం చూపించనున్నాయి. ఈ నేపథ్యంలో జూలై 15 నుంచి క్రెడిట్ కార్డ్‌ల కనీస చెల్లింపు మొత్తం (%హీూణ%) లెక్కింపు విధానం మారనుంది. మీరు ఏదైనా ద్వారా చెల్లింపులు చేస్తే ఆ మొత్తం కూడా కనీస చెల్లింపు మొత్తంలో చేరుతుంది.

**వివిధ ఛార్జీలు:** లేట్ ఫీజు, ఓవర్ లిమిట్ ఛార్జీలు, ఇతర ఫీజులుఫైనాన్స్ ఛార్జీలు: వడ్డీ రూపంలో విధించే ఛార్జీలు

2% మిగిలిన బ్యాలెన్స్: మీ కార్డ్‌లో మిగిలిన బ్యాలెన్స్‌లో 2% లో చేరుతుందిఈ కొత్త లెక్కింపు విధానం వల్ల కార్డ్ హోల్డర్లు ప్రతి నెలా చెల్లించాల్సిన కనీస మొత్తం పెరుగుతుంది. ఈ మొత్తాన్ని సకాలంలో చెల్లించకపోతే, మీ బకాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంది. అలాగే వడ్డీ ఛార్జీలు కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మీ బడ్జెట్‌ను సరిగ్గా ప్లాన్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెటిల్‌మెంట్ ప్రక్రియలో మార్పు క్రెడిట్ కార్డ్‌లతో చెల్లింపులు సెటిల్ చేసే విధానం కూడా మారనుంది. ప్రస్తుతం మీరు చేసే చెల్లింపులు క్రమంగా క్రింది విధంగా సెటిల్ అవుతాయి. మీ చెల్లింపు మొత్తం మొదట కోసం ఉపయోగించబడుతుందితర్వాత చెల్లింపులకు వెళ్తుందిఛార్జీలు: లేట్ ఫీజు, ఫైనాన్స్ ఛార్జీలు, ఇతర ఫీజులు కూడా వర్తిస్తాయిప్రిన్సిపల్ మొత్తం: చివరగా మీ రిటైల్ కొనుగోళ్లు లేదా క్యాష్ విత్ డ్రాయల్స్ వంటివి ప్రిన్సిపల్ మొత్తానికి వర్తిస్తాయి




ఈ కొత్త విధానం వల్ల మీరు పాక్షిక చెల్లింపులు చేస్తే, ఛార్జీలు, వడ్డీలు మొదట క్లియర్ అవుతాయియాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రద్దుమరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే ఆగస్టు 11, 2025 నుంచి కొన్ని క్రెడిట్ కార్డ్‌లపై ఉచిత ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం రద్దు కానుంది. ఈ ఇన్సూరెన్స్ ద్వారా గతంలో రూ. 50 లక్షల నుంచి రూ. 1 కోటి వరకు కవరేజ్ లభించేది. ఈ సౌకర్యం %ఖజూ% బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి బ్యాంకులతో కలిసి జారీ చేసిన కార్డ్‌లకు, అలాగే ఇతర ప్రముఖ కార్డ్ వేరియంట్‌లకు వర్తిస్తుంది. కాబట్టి మీ కార్డ్ ఈ జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోండి.

# లాభాల స్వీకరణకు దిగిన మదుపరులు..



**నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..** ఎ దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం నుంచి మార్కెట్లు లాభాల్లో ట్రేడయినా.. చివరి వరకు కొనసాగించలేకపోయాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు చివరి సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,540.74 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది.

**లాభాల స్వీకరణకు దిగిన మదుపరులు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం నుంచి మార్కెట్లు లాభాల్లో ట్రేడయినా.. చివరి వరకు కొనసాగించలేకపోయాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు చివరి సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,540.74 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,850.09 గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. 83,850.09 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 170.22 పాయింట్లు పతనమై.. 83,239.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 48.10 పాయింట్లు తగ్గి 25,405.30 వద్ద ముగిసింది. అమెరికా, వియత్నాం వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాలతో భారత మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యాయి. తొలి అర్ధభాగంలో నిఫ్టీ 25,600 పాయింట్లకు చేరింది. అయితే, చివరి గంటలో మదుపరుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. అపోలో హాస్పిటల్స్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీసీ, మారుతి సుజుకీ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే మెటల్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్, టెలికాం సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం క్షీణించాయి. ఫార్మా, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్ 0.3-1 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్‌తో కలిపి విస్తృత సూచీలు వరుసగా మూడో సెషన్‌లో క్షీణించాయి. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ రెండురోజుల పతనాన్ని అధిగమించి 0.5 శాతం పెరిగాయి. బీఎస్ఈలో 140కి పైగా స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి.

# బల్దియా వెబ్‌సైట్‌లో పన్ను చెల్లింపుల సేవలు




జీహెచ్‌ఎంసీ పరిధిలో ట్యాక్స్ చెల్లింపుదారులకు అధికారిక వెబ్‌సైట్‌లో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని రెవెన్యూ, ఐటీ అడిషనల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ట్యాక్స్ చెల్లింపుదారులకు అధికారిక వెబ్‌సైట్‌లో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని రెవెన్యూ, ఐటీ అడిషనల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటి యజమాని పేరులో తప్పులను సరిచేసుకోవడం, డోర్ నంబర్‌ను సరిచేసుకోవడం, ఆస్తి పన్ను స్వీయ అంచనా, సాధారణ పన్నుల అంచనాను తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో మరిన్ని ఆప్షన్లు చేర్చినట్లు వెల్లడించారు. గ్రేటర్ పరిధిలోని ప్రజలు ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకుని పన్నుల చెల్లిపులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.


# అరుణాచల గిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రత్యేక బస్సులు




గురు పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్ నగర్ నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులునడుపుతున్నది. జూలై 9 న రాత్రి 7 గంటలకు దిల్‌సుఖ్ నగర్ నుంచి బస్సు బయల్దేరుతుందని హైదరాబాద్-2 డిపో మేనేజర్ తెలిపారు. అరుణాచల గిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రత్యేక బస్సులుఎల్బీనగర్, జూలై 5: గురు పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకు దిల్‌సుఖ్ నగర్ నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులునడుపుతున్నది. జూలై 9 న రాత్రి 7 గంటలకు దిల్‌సుఖ్ నగర్ నుంచి బస్సు బయల్దేరుతుందని హైదరాబాద్-2 డిపో మేనేజర్ తెలిపారు. కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం చేరుకుంటుందని, తిరిగి జూన్ 11న మధ్యాహ్నం అరుణాచలంలో బయలుదేరి 12వ తేదీన ఉదయం 6 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని వెల్లడించారు. ఒక్కరికి టికెట్ చార్జీ రూ.3900 గా నిర్ణయించామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# భగ్గుమంటున్న బంగారం..!

## మళ్లీ ఎంత పెరిగిందో తెలుసా..?



బంగారం భగ్గుమంటున్నది. ఇటీవల కొంత తగ్గుతూ వచ్చిన ధరలు.. మళ్లీ పైపైకి కదులుతున్నది. నిన్న భారీగా పెరిగిన ధర.. గురువారం సైతం స్వల్పంగా పెరిగింది. స్టాకిస్టులు నిరంతరం కొనుగోళ్లు జరుపుతుండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పైకి కదిలాయి. బంగారం భగ్గుమంటున్నది. ఇటీవల కొంత తగ్గుతూ వచ్చిన ధరలు.. మళ్లీ పైపైకి కదులుతున్నది. నిన్న భారీగా పెరిగిన ధర.. గురువారం సైతం స్వల్పంగా పెరిగింది. స్టాకిస్టులు నిరంతరం కొనుగోళ్లు జరుపుతుండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పైకి కదిలాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ.450 పెరిగి తులానికి రూ.99,620కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.400 తులానికి రూ.99వేల మార్క్ చేరుకుంది. అదే సమయంలో వెండి రూ.1,000 పెరిగి కిలోగ్రాముకు రూ.1,05,800 చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. డాలర్ బలహీనపడిన నేపథ్యంలో బంగారానికి డిమాండ్ పెరిగిందని.. డాలర్ ఇండెక్స్ 3.5 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయని మెహతా ఈక్విటీస్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. అలాగే, యూఎస్ ట్రెజరీ దిగుబడి (ప్రభుత్వం జారీ చేసే ట్రెజరీ బాండ్లు లేదా బిల్లులను కలిగి ఉన్న పెట్టుబడిదారులకు లభించే వార్షిక రాబడి శాతం) రెండు నెలల కనిష్టానికి పడిపోయింది. దాంతో పాటు యూఎస్ వాణిజ్య సుంకాల గడువు ఆందోళనలు మరోసారి పెరిగాయి. ఈ క్రమంలో బంగారానికి డిమాండ్‌కు దన్నుగా నిలిచాయని కలాంత్రి పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందాలు సకాలంలో ఖరారు కాని పక్షంలో సుంకాలు ప్రపంచ మార్కెట్‌లో అస్థిరతకు దారి తీసే అవకాశం ఉండగా.. ఇది బులియన్ ధరలకు మద్దతుగా నిలువనున్నది. ప్రపంచవ్యాప్తంగా బంగారం ధర ఔన్సుకు 8.21 డాలర్లు తగ్గి 3,348.89కి చేరింది. వ్యవసాయేతర పేరోల్స్ నిరుద్యోగ డేటాతో సహా ముఖ్యమైన యూఎస్ స్థూల ఆర్థిక డేటా ఈ రోజు విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ డేటా కోసం పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ఎల్‌కేపీ సెక్యూరిటీ రీసెర్చ్ విశ్లేషకుడు వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 24 క్యారెట్ల పసిడి రూ.99,330 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,050 పలుకుతున్నది. ఇక వెండి ధర రూ.1.21లక్షలు పలుకుతున్నది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 10 - 07 - 2025



# బ్లాక్ డ్రెస్‌లో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..



## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో.. ఫస్ట్ లుక్ అదిరిపోయింది

హీరో రవితేజ సోదరుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మారెమ్మ' అనే టైటిల్ ఖరారు చేశారు. మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపా బాలు కథానాయిక. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి 'మారెమ్మ' టైటిల్ ప్రకటించి, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. "పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'మారెమ్మ'. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్డ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నారు నాగరాజ్. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా మేకోవర్ అయ్యారు" అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కుశాల్ రెడ్డి కందాలా, కెమెరా: ప్రశాంత్ అంకిరెడ్డి, సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి.

## జిమ్‌కి వెళ్లడం మానేశాను.. బరువు తగ్గుకుంటూ వచ్చానంటున్న విద్యా బాలన్



సాధారణంగా బరువు తగ్గేందుకు చాలా మంది జిమ్‌కి వెళుతుంటారు. అయితే జిమ్‌కి వెళ్లడం మానేసిన దగ్గర నుండి బరువు తగ్గుతూ వచ్చిందట. ఓ ప్రముఖ హీరోయిన్. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ అందాల నటి విద్యా బాలన్. ఆమె పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎన్టీఆర్ కథానాయకుడు' మరియు 'ఎన్టీఆర్ మహానాయకుడు' చిత్రాలో బసవతారకమ్మ పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో విద్యా బాలన్ తన శరీర ఆకృతి గురించి మాట్లాడింది. కెరీర్ ఆరంభం నుంచి తాను అనేక విమర్శలు ఎదుర్కొందట. లావుగా ఉన్నావు, ఫిట్‌గా లేవు అనే విమర్శలు తీవ్రంగా ఎదుర్కొన్నట్టు చెప్పింది.ల అయితే వాటిని అధిగమించేందుకు కఠినమైన డైట్లు, జిమ్ సెషన్లు ప్రయత్నించిన, ఫలితం కనిపించలేదని పేర్కొంది.అయితే చివరికి చెన్నైకి చెందిన 'ఆముర్ న్యూట్రిషన్ గ్రూప్' తో సంప్రదించగా, ఆమెకు బరువు సమస్య ఫాట్ వల్ల కాకుండా శరీరంలో ఏర్పడిన ఇన్‌ఫ్లమేషన్ వల్ల అని స్పష్టమైందట. వారి సూచనలతో ఏడాది పాటు ఎలాంటి వ్యాయామం లేకుండా కేవలం డైటింగ్ ద్వారా బరువు తగ్గానని విద్యా చెప్పింది. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను అంటూ విద్యా బాలన్ చెప్పుకొచ్చింది. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఒకే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడం లేదని పేర్కొనడం కొసమెరుపు. 2003లో బెంగాలీ చిత్రం 'భలో థేకో' ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన విద్యా బాలన్, 2005లో 'పరిణీతా' సినిమాతో హిందీ చిత్రరంగంలో అడుగుపెట్టింది. తర్వాతి కాలంలో ఆమె నటించిన 40కు పైగా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. 2024లో విడుదలైన హర్రర్ కామెడీ 'భూల్ భూలయ్యా 3' లో మంజులికా, మల్లికా అనే రెండు విభిన్న పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. విద్యా బాలన్ తన నటనతోనే కాదు, స్పష్టమైన అభిప్రాయాలతో, ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిత్వంతోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. 46 ఏళ్ల విద్యా బాలన్ ఆరోగ్యంపై ఆమె తీసుకున్న చొరవ, బాడీ షేమింగ్‌కు ధీటుగా ఇచ్చిన సమాధానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

## అల్లు అర్జున్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ నటుడు విల్ స్మిత్?



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332